తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, డిసెంబర్ 03, 2025 | సంపుటి-1 సంచిక-350 పేజీలు- 14
The Largest Readers Local Digital Daily

## అందోల్ నర్సింగ్ కళాశాల పిన్‌కోడ్ మార్పిడి

సిరి ఎఫెక్ట్




- సిరి కథనానికి స్పందించిన ప్రిన్సిపల్
- అందోల్ పిన్ కోడ్ 502270 నుండి 502273 కి సరిచేసిన యాజమాన్యం

అందోల్ డిసెంబర్ 2 (సిరిన్యూస్): అందోల్ డివిజన్లోని నర్సింగ్ కళాశాల ఉన్నప్పటికీ అందోల్ పిన్కోడ్ 502270 తప్పుగా సూచిక బోర్డు పైన రాసినప్పటికీ ఈరోజు సిరి ఎఫెక్ట్ ఆర్డీవో పైన పడిన సందర్భంగా అందోల్ పిన్కోడు సూచిక బోర్డు పైన 502273 సరి చేశారు. సిరి కథనానికి స్పందించిన ఆర్డిఓ పాండు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ఇస్మార్ట్‌గా ఎన్నికల ప్రచారం!

## గ్రామాల్లో సోషల్ మీడియా వార్

- వాట్సాప్, పేస్ బుక్, ఇన్‌స్టా గ్రాంలో ప్రచార అస్త్రాలు
- ఎవరి వర్గానికి వారు మద్దతుగా పోస్టులు
- ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం
- పలువురిని ఆలోచింపచేస్తున్న పోస్టులు

3

పంచాయతీ ఎన్నికల వేళ 'సోషల్' వార్ మొదలైంది. సామాజిక మాధ్యమ వేదికగా 'పంచాయతీ' పోరు రసవత్తరంగా మారింది. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి హడావుడి కనిపిస్తోంది. ఆయా పార్టీల, అభ్యర్థులకు మద్దతుగా సోషల్ మీడియాలో పోస్టులు, కామెంట్లు ప్రత్యక్షమవుతున్నాయి. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వాట్సాప్, ఫేస్బుక్ వంటి సోషల్ మీడియా గ్రూపుల్లో పార్టీ శ్రేణులు, అభ్యర్థుల అనుచరులు యాక్టివ్ అయ్యారు. పార్టీలు, అభ్యర్థుల తరపున కార్యకర్తలు, అనుచరులు రాజకీయ పోస్టులతో మద్దతు పొందే ప్రయత్నం చేస్తున్నారు.

- మెదక్ ప్రతినిధి,(సిరిన్యూస్)





5

## గ్రామస్తుల కష్ట సుఖాల్లో తోడుగా ఉంటా

- మీతోనే నేను.. నా ప్రయాణం
- అక్కం గారి శ్రీలత శ్రీనివాస్ రెడ్డి

## బిల్లులు అడిగితే జైలుకు పంపిస్తారా?

- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి
- రేవంత్ పాలనలో గ్రామాలు చీకటిమయం
- ఆరుగ్యారెంటీలు, హామీలు అటకెక్కాయి..
- కాంగ్రెస్ పాలనలో పారిశుధ్యం పడకేసింది
- గ్రామాల్లో పెండింగ్ బిల్లులు ఏవి?
- గ్రామాలను చీకటి మయం చేశారు
- మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు
- మాజీ మంత్రి హరీష్ రావు
- కాంగ్రెస్, బీఎస్పీల నుంచి భారీ చేరికలు



6

గతంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగితే కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్‌లను జైలుకు పంపిందని, బిల్లులు అడిగిన పాపనికి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్, జగదేవ్‌పూర్, కుకునూర్‌పల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్, బీఎస్పీల నుంచి పలువురు హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభు త్వం రెండేండ్ల పాటు ప్రత్యేకాధికారుల పాలన తెచ్చి గ్రామాలను ఆగంచేసిందన్నారు.

- సిద్దిపేట, సిరి న్యూస్